# శ్రీ పి మందు

శ్రీ ఏల్చూరి సుబ్రహ్మణ్యం

---

కొబ్బరిచెట్టు పడిపోతున్నా గోడకు అస్కారంగా ఉంది. బడికి చెట్టే సింగారం—అక్కడ.

భూమి గుండ్రంగా వుంటుంది. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. సుబ్బయ్యపంతులూ 7 కొట్టేసరికి బళ్ళో బల్లముందు హాజరు! కృష్ణపుష్కరాలకు అప్పుడు బెజవాడలో కుట్టించుకొచ్చుకున్న నల్లగీరల కోటూ; పెత్తనం వచ్చేకొద్దీ క్రిందికి ఏండ్లతో దిగజారుతున్న కళ్ళద్దాలూ; పంతులుకన్నా బారెడుపొడుగూ, పెద్దబాలశిక్షకన్నా వేలెడులావూఉన్న పేంబెత్తమూ; ఇవి సుబ్బయ్యగారి ఆకృతిలోని వ్యక్తిత్వచిహ్నాలు!

............

"రెండు రెండ్లు నాలుగు"

"నాలుగురెండ్లు ఎనిమిది."

"ఎనిమిదిరెండ్లు పదహారు." ఎండఎక్కేకొద్దీ ఎక్కాలు పెరుగుతున్నాయి.

పంతులు; "ఊ!....చదవండి....వల్లించండి. డొక్కచీలుస్తా....ఒళ్ళు బదాబదలుచేస్తా....!" ఎండ నడినెత్తిదాటి మిటమిటలాడుతున్నది!

............

"11....11డ్లు....121."

కాముడు పలకాపుస్తకాలు సంచిలోకి సర్ది లాగుజేబులో చెయ్యిపెట్టుకున్నాడు. శర్మ కాముడివైపు చూస్తున్నాడు.

కాముడు: "తాయం....నాకు తాయం." శర్మకండ్లూ, నవ్వూ 'నాకో' అంటున్నాయి.

"తాయ్యంరా నీకు తాయం" అని అంకెవేస్తూ, ఇది గమనిస్తూవున్న పంతులు దబదబా వచ్చి చెరినాలుగు వేసాడు!

పిల్లలూ, బడీ, ఆ ఒక్కకిటికీలోనుంచి వచ్చే గాలీ సుబ్బయ్యగారికి దాసోహం అని నివ్వెరపోయి, నిశ్శబ్దంగా చలించలేక మూతలుపడ్డ కండ్లలాగాఉన్నై.

"ఇంక బడి గడపదొక్కు. చదువు సంధ్యాలేదు. పో." అన్నాడు పంతులు.

విసిరేసిన సంచీ పలకలాగా రోడ్డుమీద వచ్చిపడ్డాడు.

కాముడు, బడివైపే చూస్తూ ఏడుస్తూ పోతున్నాడింటికి, కొబ్బరిచెట్టుమీది గిజిగాడిగూడుకు రాళ్ళేస్తూపోతున్నాడు సోడాబండికుర్రాడు. వాడికి రోడ్డుమీధ అగ్గిపెట్టె, పెన్సలు దొరికింది. బండిగాండ్లు గరగర. సోడాసోడా అని వాడివంతపాట.

............

టెన్నిస్—బాట్ తీసుకుని, సాయింత్రం క్లబ్‌కెళ్తూ మోటారుసైకిలు గేటు దాటిస్తున్నాడు డాక్టరు దాసు. వస్తూ....

"విశ్వేశ్వర్రావుగారూ నేను ప్రీమియమ్ వచ్చేనెల పంపుతాను లెండి మీరు రానక్కరలేదు."

"ఇన్నీసారెన్ను పనిమీద రాలేదు. మా కాముడికి నూటనాలుగు డిగ్రీల జ్వరం వచ్చింది. పొద్దున బడికికూడావెళ్ళాడు. అంత తొందరగా వచ్చి[illegible]"

"క్లబ్‌నుంచి వచ్చిచూస్తాను."

............

ఈ ఊరూ చిన్నదైనా ఆగష్టు ప్రభావం ఇక్కడా లేకపోలేదు. ఊరు చిన్నదైతేనేం ఉద్రేకం కొండంత:

---

విశ్వేశ్వర్రావుగారు కాముడికి మంచంమీద కూర్చుని మందిస్తున్నాడు.

"ఎట్లాగైనా నిన్నటికన్నా ఇవ్వాళ తెరపి ఇచ్చింది. శుక్రవారం పట్టినపట్టు ఇప్పటికి విడిచింది. చూడండి పొట్టపట్టుకుని" అన్నది విశ్వేశ్వర్రావుగారి భార్య.

విశ్వేశ్వర్రావుగారు కాముడికి మందిస్తూ "కామూ! ఎవరో పోస్టాఫీసు నిన్న తగలబెట్టారట్రా—పాపం దాన్ని ఆనుకునేవుండే మీబడీ—తగలబడ్డదిట." అన్నాడు.

(కాముడు మందు తాగుతున్నాడు.)

"నాన్నా! ఇవ్వాళ డాక్టరుగారు తియ్యటిమందు ఇచ్చారు నాన్నా?....నాన్నా! ఇంక మాకు బడిలేదూ!"

............

కాలిన కొబ్బరిచెట్టు బడిముందు ఎండినమట్టలతో వేళ్ళాడుతున్నది!!


## ఈశ్వర్స్

## రత్నపురుష లేహ్యాం.

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి, బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

## గనోక్యోల్

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లోబడని కేసులలోసహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరుస్రవించుట అద్భుతముగ తగ్గించును.

## కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు. అకాలబహిష్టు, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి తగ్గించును. ఋతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అన్ని గొప్ప మందుల షాపులయందును దొరకును.

---

ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.